నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 08 జనవరి 2025 | పేజీలు 8



## ఆర్టీసీ చైర్మన్ ఇంటికి మాజీ సీఎం నల్లారి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి నివాసానికి మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి విచ్చేశారు. ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్ సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తేనేటి విందులో పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన రామిరెడ్డి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యే మంగళవారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కాసేపు రాజకీయాల గురించి చర్చించుకున్నారు. రాబో యే రోజుల్లో మరల వైసీపీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్ర వైసీపీ నాయకులు సిద్ధంగా ఉండాలని, అలాగే ఎన్డీఏ కూటమి అబద్దాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని తెలిపారు.

### జిల్లాలో ఎక్కడా కోడిపందాలు
# నిర్వహించకూడదు
### జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందాలు నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు హింస నివారణ చట్టం అమలుపై ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగకు గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించడం నేరమన్నారు. కోడి పందాలు జరగకుండా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి కోడిపందాలు నిర్వహించకుండా చూడాలన్నారు. ఈ కమిటీల్లో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సభ్యులుగా ఉండి గ్రామాల్లో కోడి పందాలు, ఇతర ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. సమావేశంలో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏఎస్పీ సౌజన్య, డీఎఫ్ఓ మహబూబ్‌బాషా, జడ్పీ సీఈవో విద్యారమ, డీపీవో శ్రీధర్‌రెడ్డి, ఏడీ మాధవీలత పాల్గొన్నారు.



- సూపర్ సిక్స్ దశల వారీగా అమలు చేస్తాం
- బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణం నిరుద్యోగ సమస్యకు పరిష్కారం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

### అభివృద్ధి, సంక్షేమాలే
# టీడీపీ అజెండా

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం పంచాయతీ పరిధిలోని సాలుచింతల సెంటర్ మసీదు వీధిలో రూ. 8.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డును ఆమె శంఖుస్థాపన చేశారు. అనంతరం వివిధ సమస్యలపై స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం సంక్షేమమే లక్ష్యంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతున్న డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటకం రాకుండా సంక్షేమ పథకాలు అమలు చేసే సామర్థ్యం చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. అప్పుల భారంతో అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి కూడా నోచుకోని గుంతల రోడ్ల దుస్థితి సంక్రాంతి నాటికి మెరుగవుతుందన్నారు. రూ. 12.50 కోట్లు వెచ్చించి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే అభివృద్ధి పనుల నిర్మాణ కార్యకలాపాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులను పార్టీ క్యాడర్ పర్యవేక్షిస్తూ.. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మీదేనని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. నెల్లూరు జిల్లాకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ రాకతో వేల సంఖ్యలో యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బీపీసీఎల్ లాంటి భారీ పరిశ్రమ నెల్లూరు జిల్లాకు వచ్చేందుకు సహకరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పోతిరెడ్డిపాళెం సర్పంచ్ నలుబోలు శ్రీవాణి, ఎంపీపీ తుమ్మల పార్వతి, జెడ్పీటీసీ కవరగిరి శ్రీలత, ఇంతా మల్లారెడ్డి, అశోక్ రెడ్డి, శివారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన పథకంలో
# నాణ్యతా ప్రమాణాలు పాటించండి

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆకస్మిక తనిఖీ
- విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం
- స్థానిక ప్రజాప్రతినిధులు సమీప పాఠశాలలు పర్యవేక్షించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో వడ్డించే మధ్యాహ్న భోజనం అమ్మచేతి వంటను తలపించేలా ఉండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరులోని

-మిగతా 2లో

### పారిశుద్ధ్య కార్మికురాలు జయమ్మకు
# రాష్ట్రపతి ఆహ్వానం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ భూగర్భ డ్రైనేజీ పారిశుద్ధ్య కార్మికురాలు వనపర్తి జయమ్మకు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయం వేడుకలలో పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రిక ఆమె అందుకున్నారు. ఆహ్వాన పత్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ చేతులమీదుగా ఆయన ఛాంబర్‌లో జయమ్మ మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన

-మిగతా 2లో

### రెడ్‌క్రాస్ చైర్మన్ పదవికి
# పర్వతరెడ్డి రాజీనామా
### మంత్రి నారాయణ.. కుట్ర రాజకీయాలు చేస్తున్నారు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కుట్ర రాజకీయాల వల్ల నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పదవికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం స్థానిక డీఆర్ ఉత్తమ్ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల కోసం రెడ్‌క్రాస్ సభ్యుడిగా ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉంటే రెడ్‌క్రాస్ సంస్థలో సేవకు పనికిరారని రాష్ట్ర రెడ్‌క్రాస్ కమిటీతో

-మిగతా 2లో

# కరటంపాడులో ఆదర్శవంతంగా పారిశుధ్య కార్యక్రమాలు

## ఫలితమిస్తున్న 'గార్లపాటి' సోదరుల ప్రయోగం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులో అదే గ్రామానికి చెందిన గార్లపాటి సోదరులు గ్రామ పారిశుధ్య మెరుగుకు ఐదేళ్ళ క్రితం చేపట్టిన ప్రత్యేక ప్రయోగాత్మక కార్యక్రమం ఫలితమిస్తుందని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. కరటంపాడుకు చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఉప మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ల్యాంకో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మెన్ గార్లపాటి భాస్కరనాయుడు, ల్యాంకో చైన్నైశాఖ పర్యవేక్షకులు గార్లపాటి సుబ్బారావులు సోదరులు కాగా, వారు నాడు ఎన్నో అవస్థలుపడి విద్యాభ్యాసం గావించి ప్రయోజకులై స్థితిమంతులు కావడంతో తమ జన్మస్థలానికి సేవచేయాలన్న ప్రగాఢ తలంపు కలిగి కోట్లాది రూపాయలతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్వగ్రామమైన కరటంపాడులో హైస్కూలుకు దాదాపు 2కోట్ల రూపాయలతో వివిద భవనాలు, ప్రోత్సాహకాలు, దుస్తులు, స్కాలర్‌షిప్‌లు సమకూర్చారు. దాంతో పాటు గ్రామంలో వివిద ప్రభుత్వ భవనాలకు ప్రహరీలు నిర్మించారు. లక్షలాది రూపాయల వ్యయంతో శ్మశానాన్ని ఆధునీకరించారు. గ్రామంలో మినరల్‌వాటర్ ప్లాంటు స్వంత నిధులతో ఏర్పాటు చేసి అందరికి ఉచితంగా మినరల్ వాటర్‌ను సరఫరా చేస్తున్నారు. దాంతో పాటు 12 గ్రామాలకు మొబైల్ వైద్యవాహనం స్వంత నిధులతో ఏర్పాటు చేసి వైద్యసేవలందించారు. నియోజకవర్గ స్థాయిలో అప్పుడప్పుడూ వికలాంగుల శిబిరాలు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయల వ్యయంతో ఉపకరణాలు, కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తుంటారు. వీటన్నింటికి



తోడు గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న తలంపుతో మినరల్‌వాటర్ సరఫరా చేయడం, ఉచితంగా వైద్యసేవలందించడం జరుగుతుండగా గ్రామంలో పారిశుధ్యం మెరుగ్గా ఉంచాలని, ప్రజారోగ్యం పరిరక్షించాలని భావించి గార్లపాటి సోదరులుఐదేళ్ళ క్రితం 5 లక్షల రూపాయల స్వంత నిధులతో ఒక ట్రాక్టరును పంచాయతీకి సమకూర్చారు. దాంతోపాటు గ్రామస్థులను భాగస్వామ్యులను చేయాలని భావించి అందరినీ సమావేశపరిచి పారిశుధ్య పరిరక్షణలో గ్రామస్థులందరి భాగస్వామ్యం ఉండాలని కోరారు. అందుకుగాను నెలకు ఒక్కో కుటుంబంవారు కేవలం 20 రూపాయలు చెల్లించితే ఆ మొత్తంతో పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకుందామని గార్లపాటి భాస్కరనాయుడు కోరగా అందరూ సమ్మతించారు. ఆ ప్రకారం ముగ్గురు పారిశుధ్య కార్మికులను కూడా ఏర్పాటు చేశారు. దాంతో ఈ సరికొత్త ప్రయోగం అధ్భుతమైన ఫలితమిస్తుందని గ్రామస్థులు భావించసాగారు. అప్పట్లో ఈపరిస్థితిని పరిశీలించి అప్పటి తహశిల్దారు బికె వెంకటేశులు, హౌసింగ్ ఏయి శాంతకుమార్, తదితరులు పరిశీలించి గార్లపాటి సోదరులను అభినందించారు. అనేక సేవా కార్యక్రమాలను స్వంత నిధులతో నిర్వహించే గార్లపాటి సోదరులు సంతృప్తిచెందారు. ఈ ప్రయోగంతో గ్రామంలో పారిశుధ్యం మెరుగ్గా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతూ తాము చేసిన కార్యక్రమానికి సార్ధకత చేకూరిందని వేణుగోపాల్‌నాయుడు, భాస్కరనాయుడు, సుబ్బారావులు భావిస్తున్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా గ్రామస్థుల భాగస్వామ్యం తప్పుతుందని, దాంతో ఆ వ్యయాన్ని కూడా గార్లపాటి సోదరులు భరిస్తున్నారని తెలిసింది. ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు మన ఊరు, మనపరిశుభ్రత తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వ సహకారంతోపాటు అటు గార్లపాటి సోదరుల చేయూతకు గ్రామస్థుల సహకారం అత్యంత ఆవశ్యకమని వారు భావిస్తున్నారు. కోట్లాది రూపాయల స్వంత నిధులతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టే గార్లపాటి సోదరులకు ఈ మొత్తం భారమేమీ కాదు. కానీ గ్రామస్థుల భాగస్వామ్యం ఉండాలన్నదే గార్లపాటి సోదరుల సంకల్పం. మంచి ఫలితాలిస్తున్న ఈ ప్రయోగానికి గ్రామస్థుల సహకారం ఇప్పటికైనా లభిస్తుందేమో చూడాల్సి ఉంది.



# ఆత్మకూరును జిల్లా కేంద్రంగా మార్చాలి

## మెట్టప్రాంత అభివృద్ధికి అవకాశం ఇవ్వాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ డివిజన్‌గా ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రంగా మార్చి మెట్ట ప్రాంత అభివృద్ధికి మరింత అవకాశం ఇవ్వాలని ఈ ప్రాంతవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పార్లమెంట్ నియోజక వర్గ కేంద్రం ప్రాతిపదికన అనే యోచనను ప్రభుత్వం గతంలో అమలు చేశారని, తాజాగా మరి కొన్ని నూతన జిల్లాల ప్రతిపాదన ఉందంటూ ప్రచారంలో ఉందన్నారు. దాంతో అన్ని హంగులు, అవసరాలున్న ఆత్మకూరును కూడా జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛను తీర్చాలని సర్వ త్రా కోరుతున్నారు. జిల్లా కేంద్ర ఏర్పాటుకు ఆత్మకూరును పరిశీలించాలని కోరుతున్నారు. నెలూరు-ముంబాయి రహదారిపై, కడప,నెల్లూరు జిల్లాల సరిహద్దుగా, పెన్నానదీపరివాహక ప్రాంతంగా, చెంతనే సోమశిల జలాశయం ఉంటూ ఉత్తర, దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లను అను సంధానం చేసే ప్రాంతంగా, తాగునీరు సమృద్ధిగా లభించే పరిస్థితి కలిగి, ఒక పరిశ్రమ ఏర్పడేలా పారిశ్రామిక పార్క్‌ను ప్రారంభించబడిన ఆత్మకూరు జిల్లాకేంద్రంగా చేసేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఈప్రాంత ప్రజలు, మేధావులు, నాయకులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికే డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం కలిగిన రెవిన్యూ డివిజన్ గా, వివిధ శాఖల డివిజన్‌గా ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రం చేయాలంటే ప్రభుత్వం ఎక్కువగా శ్రమించే పరిస్థితి ఉండబోదని, జిల్లా కార్యాలయాలకు అవసరమైన స్థలాలు అందుబాటులో ఉన్నాయని, ఆత్మకూరును జిల్లా చేస్తే మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని కూడా పలు వురు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరించిన ఆనం రామ నారాయణరెడ్డి అప్పట్లో ఆత్మకూరును మున్సిపాలిటీగా, రెవిన్యూ డివిజన్‌గా చేయడంతోపాటు జిల్లా వైద్యశాలను మంజూరు చేయించారు. అనేక ప్రత్యేక విద్యాసంస్థలను మంజూరు చేయించారు. కార్యాలయాలు, విద్యాసంస్థలకు రూ.కోట్లతో భవనాలు కూడా మంజూరు చేయించారు. ఉత్తర, దక్షిణ ఆంధ్రను అనుసంధానం చేసేలా, తెలంగాణా నుండి చెన్నై, తిరుపతిలకు దూరం తగ్గించే లక్ష్యంగా దాదాపు 65కోట్లతో పెన్నానదిపై వంతెన కూడా ఆనం కృషితో నిర్మితమైంది. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం ఆత్మకూరు మీదుగా ఏర్పాటు కానుంది. పట్టణంలో రహదారులు విశాలంగా నిర్మితమై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌తో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండేలా ఉంది.

## రెడ్‌క్రాస్ చైర్మన్ పదవికి పర్వతరెడ్డి రాజీనామా

*(మొదటి పేజీ తరువాయి)*

హడావిడిగా ఒక లెటర్ తీసుకొని వచ్చారని వివరించారు. ఇది ఏమాత్రం చెల్లదని, దేశంలోని పలు ప్రాంతాల్లో రెడ్‌క్రాస్‌లో ఉన్నత పదవుల్లో ఉన్న వారిలో పలువురు రాజకీయ పదవులను అనుభవిస్తున్నారని తెలిపారు. హైకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నా.. సేవా మార్గంలో ఉండటంతో ఇంకా నిర్ణయం తీసుకోలేదని వివరించారు. మంత్రి నారాయణ తన మెడికల్ కళాశాలలో క్యాన్సర్ విభాగాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నారని, నారాయణ ఆసుపత్రిలో రేడియేషన్ అంకాలజీ విభాగం ఏర్పాటు చేయడానికి సమయం పట్టే అవకాశం ఉండడంతో, రెడ్‌క్రాస్ సంస్థకు చెందిన క్యాన్సర్ ఆసుపత్రితో ఎంఓయుకు తనను సంప్రదించారని, దానికి తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి రెడ్‌క్రాస్ రేడియేషన్ విభాగాన్ని ఇవ్వడానికి కమిటీ సభ్యులు అంగీకరించలేదని చెప్పారు. దీంతో తనను రెడ్‌క్రాస్ చైర్మన్ పదవి నుంచి తొలగించేందుకు నారాయణ ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. ప్రస్తుతం రెడ్‌క్రాస్ సంస్థకు సంబంధించిన కొన్ని అభివృద్ధి పనులు జరుగుతుండటంతో అవి పూర్తి అయిన తర్వాత ఈ నెలాఖరులో పదవి నుంచి వైదొలగుతామని అనుకున్నానని.. కానీ, ఇప్పుడే నన్ను తొలగించాలని రాష్ట్ర కమిటీ నుంచి ఒక లేఖను పంపారని చెప్పారు. రెడ్‌క్రాస్ సంస్థకు రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలకకు అతీతంగా సేవలు అందిస్తున్నామని వివరించారు. అధికారం ఉందని రెడ్‌క్రాస్ సంస్థను నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## పారిశుధ్య కార్మికురాలు జయమ్మకు రాష్ట్రపతి ఆహ్వానం

*(మొదటి పేజీ తరువాయి)*

ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకం లబ్ధిదారునిగా జయమ్మ సెప్టిక్ ట్యాంక్ వాహనానికి యజమానిగా ఉంటూ.. స్వయంకృషితో విధులు నిర్వహించడం, సాటి పారిశుధ్య కార్మికులకు ఆదర్శంగా నిలవటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని కల్పించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచనలతో దేశవ్యాప్తంగా అన్ని కార్పొరేషన్లలో గత మూడేళ్లుగా భూగర్భ డ్రైనేజీ పనులను మానవ రహితంగా, వాహనాల ద్వారా నిర్వహిస్తూ, పారిశుధ్య కార్మికులను ఆయా వాహనాలకు యజమానులుగా అవకాశాన్ని కల్పించడం మంచి ఫలితాలను రాబట్టిందని కమిషనర్ వెల్లడించారు. అదేవిధంగా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి భవన్‌లో అందించనున్న విందులో పాల్గొనే గొప్ప అవకాశాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కార్మికురాలు జయమ్మ సాధించడం అందరికీ ఆదర్శనీయమని కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

*(మొదటి పేజీ తరువాయి)*



జెట్టి బలరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె అకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే స్వహస్తాలతో భోజనం వడ్డించారు. విద్యార్థినులతో కలిసి భోంచేశారు. శుచి, శుభ్రత పాటించాలని ఆమె మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత విషయంలో రాజీ పడితే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. గ్రామీణ విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థుల నుంచి కానీ, వారి తల్లితండ్రుల నుంచి కానీ ఫిర్యాదుల రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని పాఠశాల సిబ్బందిని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు అప్పుడప్పుడైనా పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పర్యవేక్షించాలని కోరారు. ఎమ్మెల్యేతో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు.

# కిశోరి వికాసం బాల బాలికలకు బంగారు భవిష్యత్తుకు పునాదులు

**బాలికా సంఘాల ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** బాలికలు, మహిళల ఉజ్వల్ భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతోగానో దోహపడుతుందని వెంకటాచలం ఐసీడీఎస్ఐ సీడీపీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. పొదలకూరులోని ఎంపీడీఓ కార్యక్రమంలోని సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలకు కిశోరి వికాసం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేఖ, ఎంఈఓలు రేణుక, శోభనాద్రి, ఎంపీడీఓ నరసింహారావు, వెలుగు ఏపీఎం చిన్నయ్య,డాక్టర్ కావ్యా ముఖ్యఅథితులుగా హజరై మాట్లాడారు. అడపిల్లల ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం పున: ప్రారంభం పునాది వేస్తుందన్నారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులు, బాల్య వివాహాల నివారణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడిమానేసిన పిల్లలను బడిలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ఐ సూపర్ వైజర్లు పద్మజ, జ్యోతిలక్ష్మి, నారాయణమ్మ, హెడ్ కానిస్టేబుల్ అక్తర్ బాషా, వెలుగు సీసీలు, అంగనవాడీ వర్కర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఎం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి రాజగోపాల్**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత జనరల్ బాడీ సమావేశం పొదలకూరులోని పార్టీ ఆఫీస్ నందు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరు నగరంలో జరుగుచున్న సీపీఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల మీద నిరంతరం పోరాటాలు చేసే పార్టీ సీపీఎం పార్టీ. జిల్లాలోని అనేక సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నాము. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి ఉద్యోగుల సమస్యల పైన అనేక పోరాటాలు నిర్వహించాము. సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేయాలని, దెబ్బతిన్న ఆఫ్రాన్ పనులను వెంటనే మరమ్మత్తులు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సీపీం పార్టీ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించడం జరిగింది. ఈ తరుణంలో సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలు నెల్లూరు నగరంలో జరుగుచున్నాయి. ఫిబ్రవరి 3వ తేదీన భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుచున్నది. సిపిఎం పార్టీ ఆల్ ఇండియా నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. మూడో తేదీ జరిగే బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు. మహాసభల జయప్రదానికై ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటు అందించాలని కోరారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే.పెంచల నరసయ్య, మండల నాయకులు బి.మనోహర్, రంగయ్య, జి.మనీ, యానాదిరెడ్డి, పాండు, పెంచలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్పుబాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాజీ శాసనమండలి సభ్యులు మార్పు బాలకృష్ణమ్మ విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఉద్యమపితామహుడు మార్పు బాలకృష్ణమ్మ 12వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణమ్మ చిత్రపటానికి ఫెడరేషన్ సీనియర్ నాయకులు, ఉన్నతపాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.వి.శేషారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ.. మార్పు బాలకృష్ణమ్మ పోరాటాల ఫలితంగా 010పద్దు క్రింద ఉపాధ్యాయులు జీతాలు పొందుతున్నారని, రీగ్రూపింగ్‌స్కేళ్ళు, అప్రయత్న యాంత్రిక పదోన్నతిస్కేళ్ళు తదితర సౌకర్యాలు లబించాయన్నారు. ఉపాధ్యాయ హక్కుల కోసం జైలుజీవితం గడపడమే కాకుండా రైతాంగ సమస్యలను కూడా శాసన మండలిలో ప్రస్థావించి పరిష్కార మార్గం చూపిన మహనీయుడు బాలకృష్ణమ్మ అని కొనియాడారు. ప్రస్థుత ఉపాధ్యాయతరం ఆయన చూపిన మార్గాననడిచి విద్యారంగ పరిరక్షణకోసంపోరాటబావుటా ఎగురవేసే సంకల్పంతో కూడిన ఆచరణ చూపినపుడే ఆయనకు మనం సమర్పించే నిజమైన నివాళులని సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా బాధ్యులు పి.రామసుబ్బారెడ్డి, సి.హెచ్. మల్లికార్జునరెడ్డి, కె.పెంచలయ్య, సి.హెచ్.శివకుమార్‌రెడ్డి, జి.తిరుపతిరెడ్డి, శివరామ్, ఎం.రత్నారెడ్డి, కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తురిమెర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపూరం మండలంలోని తురిమెర్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అయితే సేంద్రియ పద్ధతిలో ఎరువులు వాడటం ద్వారా వేరు కుళ్ళు నివారించవచ్చని వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిమ్మ రైతులకు వివిధ రకాల పంటలపై వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి అవగాహన కలిగించారు. అనంతరం నిమ్మ పంట పొలాల వద్దకు వెళ్ళి పంటలు పరిశీలించి రైతులకు పంటలపై అవగాహన కలిగిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమానికి కెవికె పెరియవరం ఉద్యాన శాస్త్రవేత్త డి.తిరుపాల్, ఏడీఏ శ్రీనివాసులు, డిహెచ్ఓ సుబ్బారెడ్డి, హెచ్ఓ ఆనంద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ.. ప్రకృతి సేద్యంలో మామిడి, వాటిల్లో పాటించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, మేలైన సేంద్రియ పద్ధతులు గురించి రైతులకి వివరించారు.

## ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వింజమూరు ఎస్వీ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగే ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉదయగిరి, దుత్తలూరు మండలాల టీడీపీ కన్వీనర్లు చింతనబోయిన బయ్యన్న, పేలపూడి వెంకటరత్నంలు మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లు పాల్గొంటారన్నారు. కావున ఆయా మండలాల్లోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు. అభిమానులు ఆధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

**సీఓపీ అప్లికేషన్లు దాఖలు చేయడానికి**

## ఫిబ్రవరి 10 వరకు గడువు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** వృత్తిలో కొనసాగేందుకు న్యాయవాదులు దాఖలు చేయాల్సిన సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లను దాఖలు చేయడానికి ఫిబ్రవరి 10వరకు గడువు పెంచుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉత్తర్వులు చేసింది. ఈమేరకు నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. రెన్యువల్ అప్లికేషన్ దాఖలు చేయవలసిన న్యాయవాదులు తమ అప్లికేషన్తో పాటు కాపిస్టు డిపార్ట్మెంట్లో సర్టిఫై చేసిన ఐదు పెండింగ్ కేసుల్లోని సంబంధిత న్యాయవాది వకల్తాఫారాలు, లేదా న్యాయవాది పేరు కనబడుతున్న జడ్జిమెంట్ మొదటి కాపీ జత చేయాల్సి ఉంది. వీటితోపాటు గతంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ జారీ చేసిన సీఓపీ జిరాక్స్ కాపీ, రాష్ట్ర బార్ కౌన్సిల్ జారీ చేసిన న్యాయవాది ఎన్రోల్మెంట్ సర్టిఫికెట్, అప్లికేషన్ ఫీజు 500 రూపాయలు చలానా, న్యాయవాది డ్రెస్‌లో ఉన్న ఉన్న రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జత చేసి నెల్లూరు బార్ అసోసియేషన్‌లో గడువు లోపల బార్ అసోసియేషన్ కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు. అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ స్టాంపులు కూడా మంగళవారం నుంచి న్యాయవాదులకు అందు బాటులో ఉన్నాయని వారు తెలిపారు. సీఓపీ అప్లికేషన్లకు సంబంధించి న్యాయవాదులకు ఎలాంటి సందేహాలు ఉన్న బార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రెడ్డి సుందరయ్య యాదవ్ తెలిపారు.

## గవర్నమెంట్ ప్లీడర్‌గా శ్రీహరి నారాయణ రావు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కోర్టులో ప్రభుత్వం తరపున సివిల్ కేసులు భూసేకరణ వివాదాలు వాదించే గవర్నమెంట్ ప్లీడర్‌గా నెల్లూరుకు చెందిన సీనియర్ న్యాయవాది చుండూరి శ్రీహరి నారాయణ రావును నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. వీరు గత 30 సంవత్సరాలుగా నెల్లూరులో న్యాయవాదిగా వృత్తి నిర్వహిస్తున్నారు. వీరు జిపిగా చార్జ్ తీసుకున్నప్పటినుంచి మూడేళ్లపాటు పదవిలో కొనసాగుతారు. ప్రభుత్వ న్యాయవాదిగా వీరి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మా బిడ్డలను కాపాడండి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు..




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మలేషియాలో బతుకుతెరువుకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన తమ బిడ్డలను డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చి జనసేన క్రియాశీలక సభ్యుడు సింహాద్రి, పవన్‌ని కాపాడాలని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో కిషోర్‌ను సంప్రదించిన నెల్లూరు రూరల్, వనంతోపు సెంటర్ నందు నివసిస్తున్న వారి తల్లిదండ్రులు జయమ్మ, పెద్దయ్య వేడుకున్నారు. ఆరు నెలల ముందు తిరుపతిలో దళారిని, చెన్నైలో ఏజెన్సీ నమ్మి వర్క్ పర్మిట్ లేకుండా తన బిడ్డలు పవన్, సింహాద్రికి పని ఇప్పిస్తానని తీసుకెళ్లి మోసం చేశారని, వారం రోజుల నుంచి ఫోన్‌కి అందుబాటులో లేకపోవడంతో తల్లడిల్లుతూ వారి తల్లిదండ్రులు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో తమ బిడ్డలను కాపాడాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి అభ్యర్ధన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో తల్లిదండ్రుల వేదనను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వస్తామని, కాసుల కోసం కక్కుర్తి పడి దళారీలు వర్క్ పరిమితులు లేకుండా దేశాలు దాటించి యువతను పంపించడం నేరమన్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కి, ఎస్పీ దృష్టికి తీసుకెల్తామని, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ చొరవతో పొట్ట చేత్తో పట్టుకొని దేశాలు దాటిపోయిన యువతను కాపాడే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మలేషియా కాన్సిలేట్‌ని సంప్రదించి విడిపించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఏజెన్సీ వ్యవస్థలు ఎవరైతే ఉన్నారో నియమాలు పాటించకుండా వర్క్ పర్మిషన్ లేకుండా తెలిసి తెలియని యువతల జీవితాలతో ఆడుకుంటున్నారని వారి పై కేసులు పెట్టి శిక్షలు పడేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

# రీ సర్వే భూ వివరాలను సరి చేయాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రీ సర్వేలో చోటుచేసుకొన్న భూ తప్పిదాలను సరి చేయాలని మంగళవారం మండలంలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి, బండగానిపల్లి, కృష్ణారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. రీ సర్వే పుణ్యమా అంటూ పలు రైతులకు సంబంధించి భూ విసీ వర్ణం తగ్గిపోవడం, వేరే రైతుల పేర్లు నమోదు కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతోపాటు పలువురు రైతులకు సంబంధించిన భూములకు ఆన్‌లైన్‌లో 1బీ, అడంగల్ రాకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. స్పందించిన తహసిల్దారు పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గడ్డం నాగేశ్వరరావు, రైతులుపాల్గొన్నారు.

# శ్రీ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న శక్తిపీఠమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మహా కుంభాభిషేకం ముఖ్య తేదీల ప్రకటన దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తాతా శ్రీనివాసరావు పత్రిక సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాతా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కళా ఆపకర్షణ 24వ తేదీ జరుగునని, అనగా అమ్మవారి కలలు గర్భగుడి నుంచి మంత్రాలతో బయటకు తీసి పెట్టడం, అలాగే ఈనెల 31వ తేదీ నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా ఫిబ్రవరి 2వ తేదీ 10.32 నిమిషాల నుంచి 12 గంటల లోగా నూతన జీవద్వజం, కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మధ్యాహ్నం ఒంటిగంట 16 నిమిషాల నుండి శ్రీ చాముండేశ్వరి అమ్మవారి పరివారదేవతల మహా కుంభాభిషేకం నిర్వహిస్తారని తెలియజేశారు. అలాగే శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి ఈనెల 24వ తేదీ నుండి దర్శనం నిలుపుదల ఉంటుందని, అలాగే జంతుబలులు నిషేధించడం అయినదని తెలియజేశారు. ఈ మహా కుంభాభిషేకానికి మరియు బచ్చన కార్యక్రమాన్ని కొండూరు సుధాకర్ రెడ్డి నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సహాయ సహకారాలు అందజేస్తున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి, నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డికి, మండల అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్ర నాయుడుకి దేవదాయ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నూతలపాటి అనిల్ శర్మ, గ్రామ పెద్దలు కొండూరు వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, దుగ్గా శంకర్ రెడ్డి, జోరపల్లి ఫణీంద్ర రెడ్డి కర్పూరపు సుధాకర్ రెడ్డి, బొద్దుకురు సుధీర్, పుటికం సూర్యనారాయణ, కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మెటా రమేష్ రెడ్డి, కాలేషా, భక్తులు పాల్గొన్నారు.

# ఎంతటి విపత్కరమైన ఎదుర్కొంటాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎం పివి వైరస్ ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో నెల్లూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌లో ముందు జాగ్రత్త చర్యగా హెచ్‌ఎం పివి పేరుతో యుద్ధ ప్రాతిపదికన 10 పడకల వార్డును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఈ వార్డును తనిఖీ చేసి పలు సూచనలు జారీ చేశారు. అత్యవసర సేవలందించేందుకు డాక్టర్లతోపాటు సిబ్బందిని నియమించారు.

# విద్యార్థులకు విద్యామెటీరియల్ పంపిణీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నాగుపాడులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం విద్యామెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఆగ్రామానికి చెందిన సయ్యద్‌నాయబ్ రసూల్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మేనల్లుడు షేక్ షబ్బీర్ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, జామెంట్రీబాక్సులు, పేనాలు, పెన్సిళ్ళు తదితరాలను అందజేశారు. తమ మేనమామ పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా ఈమెటీరియల్ అందజేశామని షబ్బీర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, పాఠశాల విద్యాకమిటి వైస్‌చైర్మెన్ బొర్రా హరిత, టిడిపి నాయకులు పేర్నాటి అడివిరెడ్డి, గోగుల రోశయ్య, కరేటి శ్రీనివాసులురెడ్డి, పేర్నాటి బాలకృష్ణారెడ్డి, బొబ్బల రవీంద్ర, మల్లెంకొండయ్య, షేక్ కరీమ్, షేక్ చిన్నబాషా, అబ్దుల్‌రెహమాన్, బాషా, ఖాజారసూల్, యస్ధాని, బట్టా పెంచల నరసయ్య, చెలంచెర్ల కుమారి, కోలా నరశింహులు తదితరులు పాల్గొని సయ్యద్‌నాయబ్‌రసూల్ జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మైండ్ పోయి మాట్లాడుతున్నాడు

**▸ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి మైండ్ పోయి మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తూ మంత్రి నారాయణపై చంద్రశేఖర్ రెడ్డి విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. చంద్రశేఖర్ రెడ్డిని చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని మంత్రి నారాయణ గన్‌పెట్టి బెదిరించినట్లుగా కట్టుకథలు అల్లారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అసలు 2019 వరకూ చంద్రశేఖర్ రెడ్డి రెడ్ క్రాస్ మెంబర్ కూడా కాదని, అసలు రెడ్‌క్రాస్‌లో ఏం చేస్తారో కూడా ఆయనకు తెలియదన్నారు. 2019లో మొదటిసారి మెంబర్ అయినప్పటి నుంచి ఇప్పటివరకూ చంద్రశేఖర్‌రెడ్డి ఒక్క చుక్క బ్లడ్ కూడా రెడ్‌క్రాస్‌కు ఇవ్వలేదని విమర్శించారు. ఏదో రెడ్‌క్రాస్‌ని తానే ఉద్ధరించినట్లుగా గతం మర్చిపోయి మాట్లాడుతున్నాడని, రెడ్‌క్రాస్‌ని సర్వనాశనం చేసింది చంద్రశేఖర్‌రెడ్డి అని ఆరోపించారు. నెల్లూరులో మొదటిసారి రెడ్‌క్రాస్‌ను స్థాపించింది రామచంద్ర నాయుడు, సీవీ సుబ్రమణ్యం అని ఆనం గుర్తుచేశారు. రెడ్‌క్రాస్‌లో ఎప్పుడూ రాజకీయాలు లేవని, అలాంటిది చంద్రశేఖర్ రెడ్డి రెడ్ క్రాస్ చైర్మన్ ఎలా అయ్యాడని ప్రశ్నించారు. రెడ్‌క్రాస్ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డి ప్యానల్ అసలు గెలవలేదని, మనోహర్ రెడ్డి ప్యానల్ గెలిస్తే ఆయన్ను వెన్నుపోటు పొడిచి రెడ్ క్రాస్ ఛైర్మన్ అయ్యాడని తీవ్రంగా ఆరోపించారు. మంత్రి నారాయణపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి.. నారాయణ హాస్పిటల్ ద్వారా ప్రజలకు చేస్తున్న మంచి గురించి కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో గత రెండు నెలలుగా పెద్ద నాయకుడిగా ఫీల్ అయిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. చంద్రశేఖర్ రెడ్డి రాజీనామాకు, మంత్రి నారాయణకు సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. రెడ్‌క్రాస్ ఎంఓయూ గురించి అడిగితే తప్పేంటని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డి విద్యా సంస్థల జోలికి ఎప్పుడూ మంత్రి నారాయణ వెళ్లలేదని, కానీ గత ప్రభుత్వంలో నారాయణను జగన్ ఎలా ఇబ్బంది పెట్టాడో అందరికీ తెలుసని అన్నారు. నారాయణని జైలుకు పంపించాలని ప్రయత్నం చేసారని ఆరోపించారు. చంద్ర శేఖర్ లాంటి బచ్చాగాళ్ళకు స్పాట్ పెట్టాల్సిన అవసరం మాకు లేదని, నెల్లూరు ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారని మండిపడ్డారు.

# విద్యార్థులకు శిక్షణా తరగతులు తప్పనిసరి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వందరోజుల శిక్షణా తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే 100 రోజుల శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఉదయం సాయంత్రం పూట జరిగే 100 రోజుల శిక్షణ కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు ఉపాధ్యాయులచే సకాలంలో సిలబస్ పూర్తి చేయించుకునే బాధ్యత విద్యార్థులదేనన్నారు విద్యార్థుల సందేహాల నివృతికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండాలి. చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, సెల్ ఫోన్స్ ఉపయోగించరాదు, పండుగ 3రోజులు తప్పితే మిగతా సెలవు దినాలలో కూడా శిక్షణా తరగ తులు నిర్వహించాలి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నియోజకవర్గ కేంద్ర స్థానంలో ఉండుటచే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులు మంచి మార్కులతో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.బాలకేశవులు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం మండల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాము



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిషోరి వికాసం మండల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథులుగా నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్రకుమార్, ఐసీడీఎస్ పీడీ ఎస్.సుశీలదేవి, సీడీపీఓ కే.లక్ష్మిదేవి, నెల్లూరు ఎంఈఓలు మురళీదర్, తిరుపాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ హాజరు అవ్వగా నెల్లూరు రూరల్ మండలంలోని స్కూల్ టీచర్స్, ఏఎన్ఎంలు వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఏడబ్ల్యూడబ్ల్యూ, ఎంఎస్‌కేలకు శిక్షణా కార్యక్రమంను ఏర్పాటు చేసి వారికీ కిషోర వికాసం గురించి శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా తీసుకొని గ్రామాలలో10 నుండి 15 మంది కిషోరి బాలికలతో స్నేహిత గ్రూప్స్ ఏర్పాటు చేయాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శిక్షకులుగా డికేడబ్ల్యూ కాలేజ్ లెక్చరర్ మమతా, డిపిహెచ్ఎన్ మంజుల, డీసీపీవో బి.సురేష్, సుమలతలు, రవిప్రసాద్ వ్యవహరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.సుశీలదేవి మాట్లాడుతూ.. యుక్తవయస్సులో ఉన్న బాలికల, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాస కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, శిక్షణ కార్యక్రమం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. అనంతరం ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతోపాటు బాధ్యతలను కూడా పిల్లలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ మహిళా సాధికారత, మహిళల అభివృద్ధిపై అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. శిక్షణ పొందిన వారు గ్రామాల్లో యువతకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. ఆడపిల్లల ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం పునః ప్రారంభ కార్యక్రమం పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. శిక్షణ కోసం వచ్చిన అధికారులందరూ ఆడపిల్లల, సమాజ సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమం యుక్తవయస్సులో ఉన్న బాలికల సమగ్ర అభివృద్ధికి, ఆర్థిక స్వావలంబన చేయడానికి ఉద్దేశించబడిన కార్యక్రమంగా పేర్కొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో వరకట్న మరణాలు, చైల్డ్ మ్యారేజ్, గృహ హింస వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తగా ఎదుర్కునే విధంగా మహిళలను చైతన్యవంతులుగా అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయసులో ఉన్న కిషోర్ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండేలా మానసికంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లలను మంచి పౌరులుగా సమాజం పట్ల బాధ్యతగా పెంచే ప్రయత్నం చేసే విధానం పై నమ్మకం గురువులదే అన్నారు. స్కూల్స్‌లో పిల్లలు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతోపాటు వారి ఎదుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యుక్తవయస్సులోని బాలికల శ్రేయస్సును సమగ్రంగా నిర్ధారిస్తూ ప్రాజెక్ట్ తీసుకున్న సమగ్ర విధానాన్ని ద్వారా చైతన్యం తీసుకువచ్చి ధైర్యాన్ని నింపాలన్నారు. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కిషోర్ బాలికలను 10 నుంచి 15 మందిని గ్రూప్ లుగా ఏర్పాటు చేయటం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, ఐసీపీస్ సిబ్బంది, హెల్త్, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ప్రతి ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం

## టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు తలచీరు, బొద్దులూరు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రత్యేక పిర్యాదుల పరిష్కార వేదిక (స్పెషల్ గ్రీవెన్స్) కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపబోతున్నట్లు టిడిపి మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్‌నాయుడు అన్నారు. నేడు (బుధవారం) పొదలకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరగనున్న 'ప్రత్యేక పిర్యాదుల పరిష్కార వేదిక' (స్పెషల్ గ్రీవెన్స్) కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఎంపీడీఓతో కలిసి మండల, పట్టణ టీడీపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షులు తలచారు. మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లిఖార్జున్ నాయుడు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డితోపాటు అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. అర్జీలు సమర్పించే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో రావాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలలో పొలం పిలుస్తోంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం పెద్ద చెరుకూరు, కనుపర్తిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్‌వి నాగమోహన్ రైతులతో మాట్లాడుతూ.. పంట సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని దీనివలన పంట నష్టపరిహారం, ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు అన్ని అందుతాయని తెలియజేశారు. నూతన కౌలుదారు చట్టం గురించి అవగాహన కల్పించారు. వరిలో జింకు లోప లక్షణాలను జింకు లోపం వల్ల కలిగే నష్టాలను గురించి రైతులకు తెలియజేసి జింకు లోప నివారణ చర్యలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శేషాద్రి, వ్యవసాయ శాఖ సిబ్బంది శ్రీనివాసులు, నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిటీఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) పొదలకూరు మండల శాఖ మండలంలోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు క్యాంపియన్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీటీఏ కార్యదర్శి ఊట్ల రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.చక్రపాణి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.మహేంద్ర కుమార్, అధ్యక్షులు వి.హజరత్తయ్య, ప్రధాన కార్యదర్శి కె.శీనయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీటీఏ కార్యదర్శి వి,రఘు ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్నటువంటి డీఏలను వెంటనే ఇవ్వాలని, ఐఆర్ 25శాతం ప్రకటించి త్వరలోనే పీఆర్సీ అమలు చేయాలని, మిగతా డిపార్ట్మెంట్స్ లాగానే ఉపాధ్యాయులకు కూడా ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ నూతన మండల కార్యవర్గం ఏర్పాటు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** తిరుపతి పార్లమెంట్ వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండలంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చాంద్ కాశ్యం ఆధ్వర్యంలో నూతనంగా బీజేపీ మండల అధ్యక్షురాలుగా దేవరేమూరు చెందిన ఎస్సీ మహిళ సూరపాక సరసమ్మను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండల తహసిల్దారు రమాదేవిని, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్‌ని హౌసింగ్ ఏఈని మొదలగు మండల స్థాయి అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీకి చెందిన కుమ్మరిగుంట రత్నయ్య ఉపాధ్యక్షులు పసుపుల నరసయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు ఏ.పోలయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు పలువురు కలవడం జరిగిందిని షేక్ చాందుకాశ్యం తెలిపారు.

అక్రమ నీటి వినియోగం ఫిర్యాదుపై..

# జాతీయ హరిత ట్రిబ్యునల్ అథారిటీ విచారణ

- బోర్లు పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ భూగర్భ జలాల అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ దామోదర లక్ష్మీనారాయణ
- నివేదిక తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వాల్టా చట్టాన్ని అతిక్రమించి అక్రమంగా డీ బోర్లు వేసుకొని నీటి వినియోగం చేస్తున్న అక్రమార్కులపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ బెంచ్ విచారణ చేసింది. ముత్తుకూరు గ్రామపంచాయతీ చలివేంద్రం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేయగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశాఖపట్నంకు చెందిన భూగర్భ జలాల అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ దామోదర లక్ష్మీనారాయణ మంగళవారం విచారణకు ముత్తుకూరు మండల కేంద్రం వచ్చారు. స్పెషల్ కలెక్టర్ ఓబులేసు, ఇతర అధికారులు చంద్ర లీల, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారి అశోక్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు విచ్చేశారు. ఈ సందర్భంగా పిటిషన్ వెంకటేశ్వర్లు కూడా అధికారుల వద్దకు వచ్చారు. రెవెన్యూ కార్యాలయంలో కొంతసేపు అధికారులతో విచారణ బృందం చర్చించింది. అనంతరం మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి భూమిలో బోర్లను డిప్యూటీ డైరెక్టర్‌తోపాటు అధికారులు పరిశీలించారు. రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయం, ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడారు. అక్రమ నీటి వినియోగంపై రెవెన్యూ శాఖ అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వాల్టా చట్టం ప్రకారం ఎన్ని బోర్లకు అనుమతులు ఇచ్చారు అనుమతి లేని బోర్లు ఎన్ని అనే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడారు. మండల భూమి కొలతల శాఖ అధికారులు మ్యాప్ ద్వారా సర్వేనెంబర్లు తో పాటు భూమి హక్కు దారులు ఎవరు అనే విషయంపై ఆరా తీశారు. చట్ట ప్రకారం నీటి వినియోగానికి అనుమతి ఉన్న బోర్ల సంఖ్యతో పాటు భూగర్భ జలాలు తోడేస్తున్న వారు ఎవరు అని డిప్యూటీ డైరెక్టర్ రెవెన్యూ శాఖ అధికారులను డిప్యూటీ డైరెక్టర్ అడిగినారు. సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తగిన నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం పంటపాలెం బైపాస్ రోడ్డు మార్గంలో ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాలు ప్రాంతంలో ఉన్నటువంటి బోర్లను కూడా పరిశీలన చేయడం జరిగింది. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల దిగుబడిపై రైతులకు అవగాహన కార్యక్రమం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జెక్కపల్లి గూడూరు గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా జెక్కపల్లి గూడూరు గ్రామంలో రైతులు వేసిన పంటలపై ఎరువులు, పురుగుల మందు, నీటి సామర్థ్యాల గురించి రైతులను ఆమె అడిగి తెలుసుకొని వారికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి మాట్లాడుతూ.. వరి పంటలో జింక్ ధాతు లోపానికి జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి ఎకరాకు రెండు గ్రాములు 400 గ్రాములు, 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేసినచో ఆకులపై ఎర్రటి తుప్పు మచ్చలు రాకుండా నివారణ చేసుకోవచ్చని, సూడోమోనాస్ పిచికారి చేయడం వలన కాండం కుళ్ళు, అగ్గి తెగులు, ఆకులపై ఎర్రటి మచ్చలు నివారించవచ్చునని అని తెలిపారు. పంట నామ పథకం జనవరి 15 వరకు పొడిగించారని, రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రైతులు వ్యవసాయ వివరాల కొరకు సంబంధిత వీఆర్ఓ, వీఆర్ఏ, వ్యవసాయ సహాయకులను, వ్యవసాయ అధికారులను కలవాలని తెలిపారు.

# ఉపాధిహామీపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : రాష్ట్ర కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో సద్వినియోగం చేసుకోవాలని, కూలీలకు ఉపాధికల్పించడంతోపాటు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ ఎన్‌ఆర్‌యిజిఎస్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కమీషనర్ ఉపాధి హామీ పథకం ఏపివోలు, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్ల రెండురోజుల ఆన్‌లైన్ శిక్షనా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఉపాధిహామీ చట్టంపైన అవగాహన, కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, పనుల కొలతలపైన అవగాహనకుగాను ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రానున్న ఆరు నెలలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను తయారుచేసుకోవాలని కమీషనర్ సూచించారు. గ్రామాల్లో శ్రమశక్తిసంఘాల ఏర్పాటు, సంఘాలవారి కొలతలనమోదుకు సంబంధించి ఈ శిక్షనాకార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన వేతనదారులకు అధికసంఖ్యలో పని కల్పించాలని ఆయన సూచించారు. కూలీలకు కేటాయించిన 300రూపాయల వేతనం పొందేలా చూడాలని ఆయన కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతి గ్రామానికి వ్యవసాయ, అనుబంధ పనులకు సంబంధించి ఫారం ఫాండ్స్‌ను రాష్ట్రంలో ఒక లక్ష పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీ కనీసం 25ఫారం ఫాండ్స్, ఒక ఫిష్‌ఫాండ్, ఒక అమృత సరోవర్, 20రింగ్‌ట్రెంచ్‌లు నిర్ధేశించిన ఆరునెలల్లో పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈనెల 10వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పిఠాపురంలో రాష్ట్రస్థాయిలో 12వేల గొర్రెలషెడ్లు పూర్తిచేసి ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. 11, 12వ తేదీల్లో ఈకార్యక్రమాన్ని పెద్దఎత్తున జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో అందరూ ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ ఎం.శిరీష, ఈసి జానకి, టిఏలు ఆర్.వినోద్‌బాబు, సిహెచ్ రవితేజ, కంప్యూటర్ ఆపరేటర్లు, 21 గ్రామాలకు సంబంధించిన క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో పెట్రోల్ బంకు వద్దు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కావలి తెలుగుదేశం పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో చేపట్టిన నిర్మాణ పనులను వారు అడ్డుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సబ్ రిజిస్టర్ ఆఫీసు, రూరల్ పోలీస్ స్టేషన్, సబ్ ట్రెజరీ కార్యాలయం, రూరల్ సర్కిల్ కార్యాలయం, వాతావరణ శాఖ కార్యాలయం, సబ్ జైలు, వ్యవసాయ శాఖ కార్యాలయం, తదితర కార్యాలయాలు ఉన్నాయని, నిత్యం వేల మంది ప్రజలు కార్యాలయానికి వస్తుంటారని, పార్కింగ్, ఇతర కార్యక్రమాలకు పెట్రోల్ బంకు ఇబ్బంది అవుతుందని వారు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం, నాటి అధికారులు అనాలోచితంగా ఆలోచించి ఈ ప్రతిపాదన తీసుకురావడం జరిగిందని మండిపడ్డారు. ఇంత రద్దీగా ఉండే కార్యాలయంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో మరింత ట్రాఫిక్ పెరిగి ప్రజలకు, స్థానిక కార్యాలయాల సిబ్బందికి చాలా అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ తటపర్తి వాసు, దావులూరి దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణకు మందులు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వరి పంటలో సామూహిక ఎలుకల నివారణ ప్రక్రియకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తాళ్లపూడి గ్రామంలో ఆ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేశారు. సంచాలకులు రాజ్ కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, సహాయకులు శ్రీనివాసులు సంయుక్తంగా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇండోసాల్ సోలార్ ఉద్యోగుల రక్తదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ సామాజిక భాద్యతగా ఉద్యోగులు ప్రతీ సంవత్సరం రెండూ సార్లు రక్తదానం చేయాలనీ ముందుకు వచ్చారని చేవూరు గ్రామ పరిధిలోని ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి సింహాద్రి హరీష్ పేర్కొన్నారు. మంగళవారం ఇండోసోల్ సోలార్ కంపెనీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం శిబిరంలో 63 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతీ మానవ జీవితంలో రక్తదానం ఒక ముఖ్య భాద్యతగా భావించాలని, రక్తదానంకు ప్రత్యామ్నాయ సేవ మరొకటి లేదని, తమ కంపెనీ యాజమాన్యం రక్తదానాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీఎమ్మెల్యే మేకపాటి ముందస్తు జన్మదినోత్సవ వేడుకలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఆ పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ముందస్తుగా జరుపుకున్నారు. ఈనెల 13వ తేదీన విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవం కాగా ముందస్తుగా వేడుకలను నిర్వహించారు. మేకపాటి క్యాంప్ కార్యాలయంలో విక్రమ్‌రెడ్డిచేత కేక్‌కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విక్రమ్‌రెడ్డిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు నియోజకవర్గంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, అబిమానులు, అభిమానులు, ప్రజలు చూపుతున్న అభిమానాన్ని తాను ఎన్నటికీ మరువలేనన్నారు. శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను అందరికీ అందుబాటులో ఉంటానని, అండగా ఉంటానని, పార్టీని మరింతగా అందనిసమిష్టి కృషితో బలోపేతం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసీపీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఆత్మకూరు మండల జెడ్పిటిసి సభ్యురాలు పెమ్మసాని లక్ష్మిప్రసన్న, జిల్లా వైసీపీ యువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సొసైటి మాజీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఏఎస్‌పేట మండలాధ్యక్షురాలు బోయళ్ళ పద్మజారెడ్డి, జెడ్పిటిసి మెంబర్ పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, చేజర్ల మండలాధ్యక్షుడు తూమాటి విజయభాస్కరరెడ్డి, వైసిపి నాయకుడు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, సంగం, మర్రిపాడు మండలాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలసాగులో జాగ్రత్తలు పాటించాలి : జిల్లా వ్యవసాయాధికారిణి






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పంటల సాగులో తగిన మెళుకువలు, జాగ్రత్తలు పాటించాలని నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి కోరారు. మంగళవారం ఆత్మకూరులో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మెప్మా ఆఫీస్ సచివాలయంలో, పంట వీధి రైతుసేవా కేంద్రంలో ఆమె రైతులనుద్దేశించి ప్రసంగించారు. ఇప్పటి వరకు ఆత్మకూరు మండలంలో సొసైటీ, మనగ్రోమోర్, ప్రవేటు డీలర్లు, రైతుసేవాకేంద్రాల నుండి 1500 మెట్రిక్‌టన్నుల యూరియా పంపిణీ జరిగిందని ఆమె తెలిపారు. పంట రుణాలు పొందిన కౌలు రైతులు ఈనెల 13వ తేదీలోగా పంటలభీమా చేసుకోవాలన్నారు. ప్రస్థుత వాతావరణ పరిస్థితులవలన నాటిన వరిలో ముందుగా వెన్నుతీయడం జరుగుతుందని, రైతులు ఆందోళనచెందాల్సిన పరిస్థితి లేదని, ముందుగా నాటినందున ఈవిధంగా పిలకలు వస్తున్నాయన్నారు. అయితే మంచి దిగుబడులు పొందగలరని సత్యవాణి పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏడిఏ నర్సోజిరావు మాట్లాడుతూ.. వరిసాగు యాజమాన్యం, సస్యరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ–పంట నమోదు ప్రముఖ్యతను గురించి ఆయన వివరించారు. కిసాన్‌డ్రోన్ల సిహెచ్‌సి ఏర్పాటు, కౌలురైతులు పంటరుణాలు పొందడం తదితర అంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లావ్యవసాయ కార్యలయ ఏడిఏ శేషగిరిరావు రైతులకు పలుఅంశాల గురించి వివరించారు. ఆత్మకూరు ఉద్యానశాఖాధికారి సిహెచ్ రాజశేఖర్, తమ శాఖద్వారా అందిస్తున్న సబ్సిడిలుగురించి వివరించారు. మండల వ్యవపసాయాధికారి కిషోర్‌బాబు వరిలో ఎలుకలనివారణ కోసం రైతులకు ఉచితంగా బ్రోమోడయోలిన్ మందును ఉచితంగా అందజేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అధికారులు, రైతులు పొలాల్లో సాగులో ఉన్న పైరును పరిశీలించారు.క్షేత్రపరిశీలనలో రైతులకు పలు అంశాలగురించి వివరించారు.
ఈకార్యక్రమంలో ఎంపియివో ఏ.రేణుక, ఏ.ఇంద్రావతి, ఆత్మకూరు పట్టణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉద్యోగులకు చాకచక్యం అవసరం

**పలమనేరు, మేజర్‌న్యూస్ :** ఇప్పుడు సమాజంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగులకు విధి నిర్వహణలో చాకచక్యం చాలా అవసరమని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ హెూం నందు ఏర్పాటు చేసిన సంఘం కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు దైనందిన విధి నిర్వహణలో ప్రజలకు అందించే సేవలలో భాగంగా, వివిధ రూపాలలో, వివిధ వర్గాల నుండి ఒత్తిడులు ఎదుర్కోవడం నిత్య కృత్యం అయిందన్నారు. కొన్ని శాఖలలో, కొంత మంది ఉద్యోగులు, అధికారుల అసహజమైన విపరీత ధోరణుల వల్ల ప్రజలలో ఉద్యోగుల పట్ల చెడు అభిప్రాయం ఏర్పడుతోందని, ఇటువంటి వారిని ప్రోత్సహించడం సమాజానికి చేటు తెస్తుందని తెలిపారు. ఉద్యోగి నిబంధనలు పాటించడంలో తడబడినప్పటికీ, ధర్మంగా న్యాయంగా విధులు నిర్వహించడం తప్పకుండా వీలవుతుందని, అటువంటప్పుడు వారికి ప్రజామోదం తప్పక లభిస్తుందని తెలిపారు. పింఛన్ల పంపిణీ ఒకటవ తేదీ చేపట్టడం సక్రమమే కానీ వేకువ జామున 5 గంటల నుండి పంపిణీ చేయాలని ఒత్తిడి తేవడం సరికాదని, దీనివల్ల ముఖ్యంగా మహిళా ఉద్యోగులకే గాక వారి వద్ద ఉండే డబ్బుకు కూడా భద్రత లేదన్నారు. కుందేలు పరుగు లాగా పెరుగుతున్న ధరలు, తాబేలు నడకలాగా కూడా పెరగని జీతాలు మధ్య ఉద్యోగులు జీవిస్తున్నారని పేర్కొన్నారు. కార్యదర్శి జయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షుడు సోమ సుందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,మోహన్ రాం ప్రసాద్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు రమణ, కార్యవర్గ సభ్యులు, నాగేశ్వరి, షమీమ్, కుమార్, పుష్ప దాము, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సాతానుపల్లిలో క్రికెట్‌టోర్నమెంట్స్ 11నుండి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఈనెల 11వతేదీ నుండి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దఎత్తున క్రికెట్‌టోర్నమెంట్స్ నిర్వహించనున్నారు. సాతానుపల్లి యూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిఎల్ 10వ టోర్నమెంట్స్‌ను నిర్వహించనున్నారు. ప్రతిఏటా గ్రామంలో పెద్దఎత్తున క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించి యువతను, క్రీడాకారులను ప్రోత్సహించడం తోపాటు సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించడం, యువత క్రీడలపట్ల ఆసక్తిపెంచుకునేలా ఈటోర్నమెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, సోమశిల ఉత్తరకాలువ వైస్ చైర్మెన్ పూనుగుంట ధనుంజయల పర్యవేక్షణలో యువత ఈ పోటీలను అత్యంత సంతోషకరమైన వాతావరణంలో నిర్వహిస్తుంటారు. ఈదపా కూడా అదేమాదిరిగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈపోటీల్లో విన్నర్స్‌కు 50వేలరూపాయల నగదుబహుమతిని రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు అందజేయనున్నారు. రన్నర్స్‌కు 25వేల రూపాయల నగదుబహుమతిని దావా పెంచలరావు, పూనుగుంట ధనుంజయలు సమకూర్చనున్నారు. క్రీడలపట్ల ఆసక్తిగల వారంతా ఈపోటీల్లో పాల్గొనేందుకు అర్హులని వారు పేర్కొన్నారు. క్రీడాకారులు అధికంగా పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# నగరపాలక సంస్థకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే వసూలు చేయండి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ సర్వేయర్లు, మినిస్ట్రీయల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. ఎల్‌ఆర్‌ఎస్, ఏపీడిపిఎంఎస్, సర్క్యులేషన్ పాట్రన్స్, డిస్ప్లే డివైస్ ఫీస్‌కు సంబంధించి బకాయిలు వెంటనే వసూలు చేయాలని లేని పక్షములో వాటిని తొలగించాలని ఎంక్రోచ్ మెంట్స్ రిమూవల్స్, ఫ్లెక్స్ రిమూవల్స్, యుసి నిబంధనలను, పబ్లిక్ గ్రీవెన్స్ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానార్లు, ప్లానింగ్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో వికలాంగుల పున:పరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని పలుగ్రామాల్లో అంగవైకల్యంతో, పక్షవాతంతో బాధపడుతూ ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్నా వారిని పరిశీలించి వివరాలు నమోదుకు ప్రత్యేక బృందం పర్యటించారు. 15వేల రూపాయల పెన్షన్ పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి, మెడికల్ సర్టిఫికేట్లు తదితరాలను వారు పరిశీలించారు. మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడు, నల్లపురెడ్డిపల్లి, నువ్వురుపాడు, దేపూరు, బండారుపల్లి, రామస్వామిపల్లి, నాగులపాడు, చెర్లోయడవల్లి, కరటంపాడు, బోయలచిరువెళ్ళ, నబ్బీనగరం, వాసిలి గ్రామాల్లో ఈ బృందం పరిశీలించి పెన్షర్ల అర్హతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.మునిమురళీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఎస్‌విఆర్‌ఆర్‌జిహెచ్, తిరుపతి) డాక్టర్ సి.రమేష్‌కుమార్, అనంతసాగరం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, మండల విస్తరణాధికారి డేవిడ్, పంచాయతీ కార్యదర్శి సి.ఆనంద్, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డులు ఇప్పించకుండా..

# సచివాలయ ఉద్యోగులు ఏం చేస్తున్నట్లు ?

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కనీసం గిరిజన కుటుంబాలకు ఆధార్ కార్డులు కూడా ఇప్పించకుండా సచివాలయం ఉద్యోగస్తులు ఏం చేస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పైనంపురం పంచాయతీ చిన్నసంఘం గిరిజన కాలనీలో పర్యటించారు. స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్‌తో పాటు స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డిఇంటింటికీ వెళ్లి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. గిరిజన బిడ్డలు కనీసం ఆధార్ కార్డులకు కూడా నోచుకోకపోవడం చాలా బాధాకరమని ఆవేదన చూపారు. కనీస అవసరమైన ఆధార్‌కార్డులు లేకపోవడం వల్ల గిరిజనులు రేషన్ కార్డుల తోపాటు ఇతర సంక్షేమ పథకాలు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని ఈ విషయాన్ని అధికారులు గమనించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పైనాపురం పంచాయతీలో 70 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయించడంతోపాటు 80 మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించినామని ఎమ్మెల్యే అన్నారు. 17 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేసామన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కొన్ని విషయాలు గుర్తించారు. 43 మందికి అర్హత ఉన్నా ఓటు హక్కు లేకపోవడం అదేవిధంగా35 మందికి రేషన్ కార్డులు లేవన్న విషయాన్ని తెలుసుకున్నారు. 18 మంది పింఛన్లు పొందలేకపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. 12 మంది ఉద్యోగులతో గ్రామంలోనే సచివాలయం ఉండటంతో పాటు మండల స్థాయిలో అధికారులు ఉన్నా పేదల కనీస అవసరాలు తీర్చలేకపోడం సరైన విధానం కాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజనుల అవసరాలు తీర్చలేని సచివాలయాలు ఎందుకని ఎమ్మెల్యే అధికారులను నిలదీశారు. జిల్లా స్థాయిలో గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తెలియజేశారు. సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించినామని ఆయన మీడియాకు చెప్పడం జరిగింది. గ్రీవెన్స్ కార్యక్రమంలోనే వందలాది మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించినామని దీంతో గిరిజనులు చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆధార్‌కార్డు లేక పోతే భారత పౌరుడనే ఆధారం కూడా లేని పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పక్కా ఇళ్లు నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే గిరిజనులకు చెప్పడం జరిగింది. గిరిజన పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అంతేకాకుండా ఆ కుటుంబాలకు ఎమ్మెల్యే దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్, తిరుపతి పార్లమెంటు గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు శోభన్, నరసింహ, రమేష్, పార్టీ నాయకులు కోదండరామయ్య, రామ్మోహన్‌రెడ్డి, నాగార్జున, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోండి



- ఫర్టిలైజర్ షాప్ లను నిరంతరం తనిఖీ చేయండి
- క్రాప్ లోన్స్ విషయంలో రైతులకు సహకరించండి
- పొలం పిలుస్తోంది.. ద్వారా రైతులతో మమేకం కండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అధిక దిగుబడి సాధించేందుకై ఆధునిక పంట సాగు పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యవసాయ అధికారులను కోరారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో ఆమె వ్యవసాయ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. క్రాప్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేసుకొనేలా చొరవ తీసుకోవాలని కోరారు. రైతులకు అందుబాటులో వుంటూ పంట సాగుకు సంబంధించి సూచనలు సలహాలు యివ్వవలసిందిగా సూచించారు. ప్రస్తుత రబీ సీజన్లో నీరు పుష్కలంగా వున్న నేపథ్యంలో ఆయకట్టు పరిధిలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేయాలన్నారు. చాలా చోట్ల రైతులకు యూరియా అందుబాటులో లేదని మీడియాలో తరచూ వార్తలు వస్తున్నాయి. కోవూరు ప్రాంత రైతాంగ అవసరాలను దృష్టిలో వుంచుకొని యూరియా కొరత రాకుండా చూడాలన్నారు. ఫర్టిలైజర్ షాప్‌లను నిరంతరం తనిఖీలు చేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర పనిముట్లు అందించేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా ఎరువులు, విత్తనాలు ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత షాపులలో ఆకస్మిక తనిఖీలు చేసి వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో వ్యవసాయ పరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వార్షిక వృద్ధి రేటు 15శాతం లక్ష్యానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మండలానికో డ్రోన్ పథకంలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన వున్న అర్హులైన రైతులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యవసాయ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు పి.సత్యవతి, నర్సోజి రావులతోపాటు మండల వ్యవసాయ అధికారులు రాజకుమార్, సుజాత, ఇంద్రావతి, లక్ష్మి, క్రిష్ణయ్య, సురేందర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్లు పాల్గొన్నారు.

# మురుగునీటి నిల్వతో అవస్థలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల లోని ఎస్సీ కాలనీ నుంచి పాత కలవాయి దారి మార్గంలో కాలువలో మురుగునీటి నిల్వతో ఆ ప్రాంతవాసులు అవస్థలు పడుతున్నారు. పక్క మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ అది ముందుకు సాగక నిలువగా ఉంటుంది. అంతకుముందు ఈ కాలువతో అనుసంధానిస్తూ ఎస్సీ కాలనీకుండా మురుగు పారుదల జరిగేది. అయితే ఇటీవల సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాక ఆ కాలవను రాళ్లతో కప్పివేశారు.అందుకు కారణం లేకపోలేదు మురుగునీరు సమీప పొలాల్లోకి వెళుతూ తరచూ రగడకు తావిస్తూ వచ్చింది. ప్రస్తుతం మంచినీటి కొళాయి వద్ద వరకు మురుగు కాలువ ఉన్నది. దీనితో ఇంటి నుంచి వచ్చే నీరు అంతా కాలువలో చేరి దుర్వాసన కొడుతున్న దుస్థితి ఏర్పడింది. నేపథ్యంలో దోమలపెడత తీవ్రంగా ఉందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారులకు, పలుమార్లు పంచాయితీకి విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కరణకు నోచుకోలేదని ఇక్కట్లు పడుతున్న వారు ఆరోపిస్తున్నారు. ఇకనైనా పంచాయతీ సమస్యపై దృష్టి సారించి పరిష్కరణ దిశగా చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

**MUNICIPAL CORPORATION :: NELLORE**
**TENDER NOTICE**

ROC. No. 315 /NMC/DB/ **MEPMA-NULM & ULB FUNDS**/2025 Dt : .01.2025.

Nellore Municipal Corporation hereby invites tenders for Establishment of "Smart Street Vending Market" to Street Vendors as Pilot Project at Mypadu Road, Nellore City, Nellore District (**MEPMA-NULM & ULB FUNDS**).

No. of Works - 01 : Amount of Rs. 840.00 Lakhs

Bid Document Download Start Date& Time : 07.01.2025 at 10.00 PM
Bid Submission Closing Date & Time : 23.01.2025 at 3.00PM

Further details can be seen at e-procurement market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Municipal Corporation of Nellore, A.P. Contract No. 9849908261, 9177055089 & 9848335204.

EE SE
Commissioner
Municipal Corporation :: Nellore

నేటి దినపత్రిక సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## వటపత్రసాయి అవతారంలో వేణుగోపాలస్వామి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో పగల్ పత్తు ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శ్రీ స్వామి వారు వటపత్రసాయి అవతారంలో మంగళవారం దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తగా దేవిశెట్టి వీర వెంకట సుబ్బయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమం ధర్మకర్తల మండలి చైర్మన్ మజ్జిగ చంద్ర మౌళి రెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాస్‌రావు పర్యవేక్షించారని ఆలయ సిబ్బంది తెలిపారు.

## మంత్రి ఆనంను కలిసిన టీడీపీ నేత చంద్రా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆత్మకూరు కు చెందిన జిల్లా తెలుగుదేశం అధికారప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి స్వీట్లు అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిస్థితిని గురించి ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.